# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE (A) KAKINADA

## DEPARTMENT OF TELUGU

# BEST PRACTICES

- STORY-YOUNG BLOOD CHRONICLES
- POETRY- YOUTH IN STANZAS
- ESSAYS-ESSAYS FROM THE EDGE

# విజయం



M. SIRISHA DEVI
1st B.A(HTP)

- మీకంటూ ఒక లక్ష్యం పెట్టుకుని పని
చేయండి లేకపోతే.....!
వేరే వాళ్ల లక్ష్యం కోసం పని చేయాల్సి
వస్తుంది.
సూర్యుడు కంటే ముందు ఎవరు
నిద్రలేస్తారో.....!
వారే విజయం సాధిస్తారు.
- ప్రపంచం గురించి పట్టించుకోకండి. మీరు
ఏం చేసినా.. చేయకపోయినా
విమర్శించడమే వారి పని.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

• మట్టితో పోరాడితేనే ఒక విత్తనం --
మొక్కగా ఎదగ గలదు.....
ఎదురుదెబ్బలకు తట్టుకొని నిలబడితేనే
ఏ మనిషి అయినా జీవితంలో
పరిపూర్ణుడుగా ఎదుగుతాడు.

* లక్ష్యం లేని జీవితం..... చుక్కాని లేని నావ
లాంటిదే... లక్ష్యాన్ని చేరే క్రమంలో తప్పులు
దొర్లుతున్నాయని బాధపడవద్దు...... లక్ష్యం
ఉన్నవాడు ఒక తప్పు చేస్తే ఏ లక్ష్యం లేని
వాడు వంద తప్పులు చేస్తాడు... అందుకే
జీవితంలో కొన్ని లక్ష్యాలను కలిగి ఉండడం
ఎప్పుడూ మంచిది...

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

*జీవితం అనేది గమ్యం కాదు... గమనం
మాత్రమే... ఎన్నిసార్లు ఓడినా గెలవడానికి
అవకాశం ఉంటుంది... గమ్యం అనంతం...
గమనం అనేకం.....

* సాధ్యం కాదు అనుకుంటే...! ఏ పని
చేతకాదు.. ప్రయత్నించి చూడు!!
పోయేదేముంది... గెలిస్తే సంతోషం
వస్తుంది..!ఓడితే అనుభవం వస్తుంది.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# తెలుగు కవితలు



పలివేల ఆశాజ్యోతి
డిగ్రీ 1st బి.యస్.సి బయోటెక్నాలజీ

ఆపకు నీ ప్రయాణం దేనికి
భయపడి ఈ రాతిరి మాసిన
వెలుగు రేపటికి నీకే
రగులుతూ ఎదురవుతుంది.
సాగే సెలయేరు దారి
తప్పకుండా నీకు బాట
వేస్తుంది కొండగాలి నీవు
కృంగకుండ నీకు భుజం
తడుతుంది. విశ్వమంతా
తలుపు తెరిచి నిన్ను
ఆహ్వానిస్తుంది

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# ఓ నేస్తమా

మనసు మట్టిలో నాటాను
ఆ విత్తనం మొక్కై మొలిచింది నీ స్నేహపు
జల్లులో తడిచింది నీ
మమతానురాగాలతో మురిసింది నీ
కరుణామయ హృదయంతో కరిగింది
స్నేహమనే విత్తనంను నేస్తమా...... నిన్ను
చూసిన క్షణంన నా మది సంతోషించే
స్నేహ పుష్పం విరిసింది ఆ స్నేహ
పుష్పాన్ని ఎన్నటికీ వాడి పోనివ్వని నేను
నీకు మాట ఇస్తున్నాను ఓ... నేస్తమా



Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# ప్రకృతి చెపుతున్న సత్యాలు



V.PRAKASH

పువ్వు నవ్వుతూ చెప్పింది జీవించేది ఒక్క
రోజైనా సంతోషంగా ఉండమని
ఆకు రాలిపోతూ చెప్పింది ఈ జీవితం శాశ్వతం
కాదు అని
చెట్టు చల్లగా చెప్పింది నీవు ఎండలో వున్నా పది
మందికి నీడ కల్పించమని
క్రొవ్వొత్తి వెలుగుతూ చెప్పింది జీవితం చివరి
వరకు పరులకు సాయపడడమే జీవితానికి
అర్థమని
సూర్యుడు ఉదయిస్తూ చెపుతాడు ప్రాణి కోటికి
వెలుగు ధార ఇవ్వడమే తన కర్తవ్యమని
చందమామ చల్లగా చెపుతాడు పరుల
జీవితాలలో వెన్నెల నింపడం లోనే పరమానందం
అని

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner



సూర్యుడు ఉదయిస్తూ చెపుతాడు ప్రాణి కోటికి వెలుగు
ధార ఇవ్వడమే తన కర్తవ్యమని
చందమామ చల్లగా చెపుతాడు పరుల జీవితాలలో
వెన్నెల నింపడం లోనే పరమానందం అని
మేఘాలు వర్షిస్తూ చెపుతాయి ప్రాణి కోటికి జీవనాధారం
అందించడం లోనే అసలైన ఆనందం అని
గాలి వీస్తూ చెపుతుంది ప్రాణాధారం పంచడం లోనే
పరమార్థం అని
భూదేవి భూ భారాన్ని మోస్తూ చెపుతుంది సహనంతో
ఉండడమే మనిషి జీవితానికి సార్థకత అని
మనిషి ప్రకృతి విరుద్ధ పనులు చేస్తే అంతా వినాశనమే
అని ప్రకృతి చెప్పకనే చేస్తూ చూపిస్తుంది.....

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# అరుదైన అవకాశం



Hemalakshmi
1st BSC
Biotechnology

వారణాసి లో ఉంటున్న కృష్ణమోహనకు ఒక పుస్తకం దొరికింది. ఆ పుస్తకంలో ఒక పేజీ దగ్గర ఆగి చదివాడు గంగానది ఒడ్డున ఓ ప్రాంతంలో మహిమలున రాళ్లు ఉంటాయు, సరకు వెచ్చగా ఉండే ఆ రాళ్లతో ఏ వస్తువులు తాకీన అది బంగారం గా మారిపోతుంది అని రాసుంది. పుస్తకంలో రాసిన ప్రదేశానికి వెళ్ళాడు. రాళ్ళ కోసం వెతకడం ప్రారంభించాడు. ఒక్క రాయా దొరికీనా తన జీవితం మారిపోతుంది అని ఆశ అతడిది. నది ఒడ్డున రాళ్ళు వెతికాడు. అయినా దొరకలేదు.రెండు వారాలు గడిచాయి. అయినా రాయి కనిపించలేదు. ఒక్కో రాయినీ తాకి చూసి అది వెచ్చగా లేకుంటే నదిలో వేసేసి ఉండేవాడు, చివరికి అతడి అధి అలవాటు గా మారింది. వెతగ్గా వెతగ్గా ఒకరోజు మహిమలు ఉన్న వెచ్చనీ రాయి అతడికి దొరికింది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

అలవాటు ప్రకారం అతను ఆ రాయి నదిలోకి వేసాడు. తరువాత అతనికి విషయం తెలిసిందికృష్ణమోహన్ శ్రమంతావృధాఅయింది

(నీతి :). అవకాశాలు అరుదుగా వస్తుంటాయి.వాటిని ఎంతో జాగ్రత్తగా గుర్తించి సద్వినియోగం చేసుకోవాలి తప్ప, ఏమాత్రం ఆలస్యంగా వ్యవహరించిన చేయి జారిపోతాయి .

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



P.Jhansi
1BSC

# రైతు

రైతే రాజన్నరు రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. రైతే దేశానికి వెన్నెముక అన్నారు రైతే అన్నదాత అన్నారు దేశ ప్రగతికి మూలం రైతన్నారు జై కిసాన్ అన్నారు కానీ ఏమున్నది లాభం ప్రస్తుత రైతు పరిస్థితి మరీ దారుణం ప్రకృతి ప్రకోపానికి విల విల లాడుతూ కరువు కాటకాల కోరల్లో చిక్కుకొని అధికారుల నిర్లక్ష్యానికి గురవుతూ అధిక వడ్డీ రేట్లతో సతమతమైపోతూ కల్తీ పురుగు మందులు నకిలీ విత్తనాలతో పంట నష్టాన్నే పొందుతున్న అన్నదాతకే ఆకలి మిగులుతుంది ఆత్మ హత్యే శరణ్యం అయ్యింది.....

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# ఇది ఒక ఏడుగురు మిత్రుల కథ.....

K. ఝాన్సీ రాణి
Ist Bsc. BZC

ఏడుగురు మిత్రులు ఉన్నారు వారు డిగ్రీ చదువుతున్నారు. వారు ఒక రోజు టూర్ పెట్టుకున్నారు. అప్పుడు ఏడుగురు కలిసి ఒకే కారులో ప్రయాణిస్తున్నారు. వారి ఏడుగురు పేర్లు.

1.రాణి, 2. జ్యోతి 3. లక్ష్మి 4. భవాని 5, రేవతి 6, రత్నం, 7. ప్రియా. ఏడుగురు మూడో తరగతి నుంచి కలిసే చదువుకున్నారు. ఈ ఏడుగురు వెళుతూ ఉండగా దారిలో కారు ఆగిపోయింది. చుట్టూ అడవి అసలు మనుషులు ఎవరూ లేరు.వారిలో రేవతి, రాణి కి దాహం వేసి కారులో నీళ్ల కోసం వెతికారు. కానీ అక్కడనీళ్లు లేవు. వాళ్లు ఉన్నదారలో ఒక్క వాహనం కూడా రావడం లేదు. రేవతికి రాణికి దాహం వేస్తుంది. ఏం చేయాలో తెలియక వాళ్లందరూ ఏదైనా వాహనం రాకపోతుందా అని చూస్తూ ఉన్నారు. సమయం దాటుతుంది కానీ వాహనాలు ఏమి రావటం లేదు. వాళ్లు అలా అడవిలోకి నడుచుకుంటూ వెళ్లారు. ఎవరైనా ఉండొచ్చేమో అని వెళ్తూ ఉండగా వాళ్లకు ఒక నుయ్యి కనిపించింది.
కానీ అక్కడ నీళ్లు లేవు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

అలా ఇంకా ముందుకు వెళుతూ ఉన్నారు. వెళ్తూ ఉండగా వాళ్లకు ఒక అందమైన ఇల్లు కనిపించింది. అప్పుడు ప్రియా ఇంట్లోకి వెళ్లాము అని అడిగింది. దానికి తన మిత్రులు నీ ఇష్టం ప్రియా అని లోపలికి వెళ్లారు. ఇల్లు మాత్రం చాలా అందంగా ఉంది. అప్పటికే సాయంత్రం అయింది. సమయం చూస్తే చూస్తే " ఎనిమిది అయింది. ఇంట్లో వండటానికి అన్ని ఆ ఉన్నాయి కానీ చుట్టూ మనుష్యులు ఎవ్వరు లేరు. అప్పుడు వాళ్లు ఆకలిగా ఉందని తినటానికి వంట చేసుకున్నారు. వండుకున్న దాన్ని తృప్తిగా తిన్నారు. తిన్న తర్వాత అందరూ కూర్చొని ఆలోచిస్తున్నారు. ఎంత బాగుంది ఈ ఇల్లు కానీ ఎవరులేరెంటి. అని అప్పుడు రాణి ఇలాఅంది.నాకు నిద్ర వస్తుంది. అన్ని ఉదయం లేవగానే లేవగానే లేవగానే చూద్దాం లేవగానే చూద్దాం లేవగానే చూద్దాం. ఇక పడుకోండి సమయం 11 అవుతుంది అని తను పడుకోవడానికి వెళ్ళిపోయింది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

అప్పుడు ఉన్న వాళ్లు కూడా వెళ్లిపడుకున్నారు, అందరూ పడుకున్న తర్వాత సమయం 1:30 అవుతుండగా ఒక చిన్న పాప ఏడుపు వినిపించింది వాళ్లకు, వాళ్ళందరూ హాల్లోకి వచ్చి లైట్ ఆన్ చేసి చూశారు. ఏమైంది అని ఒకరికొకరు అడుగుతున్నారు.ఏదో ఏడుపు వినిపిస్తుంది కదా అని జ్యోతి చెప్పింది. దానికి అవును వినిపిస్తుంది అని రత్నం చెప్పింది. ఒకసారి బయటికి వెళ్లి చూద్దామా అని భవాని అడిగింది, దానికి రాణి ఉదయం చూద్దాంలే పడుకోండి అని చెప్పింది. మల్ల ఎవరికి వారు వెళ్లి పడుకున్నారు. ఈసారి ఏడుపు ఆగకుండా వినిపిస్తుంది. అప్పుడు ప్రియా బయటకు వెళ్లి చూసింది కానీ ఎవరూ లేరు. మల్ల లోపలికి వచ్చి పడుకుంది. నిజానికి అక్కడ రాత్రి ఏడ్చింది ఆ ఇంట్లో చనిపోయిన పాప, నిజానికి మా ఇంట్లో ఒక కుటుంబం ఉండేది. చాలా అందంగా ఉండేవారు, కానీ వారిని నీచంగా చంపేశారు నీచంగా చంపేశారు. అప్పుడు వాళ్ళందరూ ఆత్మలుగా మారి ఆ ఇంటి చుట్టుపక్కల తిరుగుతూ ఉండేవారని అడవి పక్కన ఊర్లో వాళ్ళు చెప్పుకుంటారు ఊర్లో వాళ్ళు చెప్పుకుంటారు. కానీ ఈ విషయం ఆ ఏడుగురికి తెలియదు.

తర్వాత ఏం జరిగిందో మీరే ఊహించండి......

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner


# స్నేహం గురించి కవితలు

T.ANUSHA
1ST BA ( THP )

స్నేహం ఒక వెచ్చని గాలి స్నేహం
ఒక ప్రకాశవంతమైన ప్రపంచం
స్నేహం తెల్లవారుజామున
సూర్యుడు ఆత్మ కోసం ఒక
ఆహ్లాదకరమైన విందు.
స్నేహం మాత్రమే ఆనందం



Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner



మృదువైన జ్ఞాపకాలు కలిగించే కాలానివో...!
మధురమైన ఆనందాలు అందించే
అభినందనవో...!
కలవరపడే హృదయానికి ధైర్యాన్నిచ్చే
హస్తానివో...
మధనపడే మనసును మురిపించే వెన్నెలవో ..!!
ఏ కల్మషం లేని నీ స్నేహం.....
కనుమరుగవ్వనివ్వడు నేస్తం.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



ఓ ప్రాణమిత్రమా...
ఆత్మీయ బంధమా..
ఇలలో వెలసిన దైవమా...
దేవుడు ఇచ్చిన వరమా...
కల్మషం ఎరుగని
స్నేహమా... ఎద నిండా నీ
రూపమే నీవు లేని
క్షణమైనా బ్రతకగలనా....
నీ ఊహలే కద నన్ను తట్టి
లేపేవి.. కలలో కూడా
స్నేహబంధాన్ని విడిచి
ముందుకు వెళ్ళకే !

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner



నీ స్నేహం వెలిచిపోవలి!
ఓ మిత్రమా! మిల మిల
మెరిసే బంగారం కన్నా! నీ
స్నేహం నాకొక వరం!
నీ పెదవులపై చిరునవ్వే
నాకు మిన్న!
నిజమైన స్నేహం మనది!
చిరకాలం సాగిపోతుంది!
అమరం, అజరామరం!

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# అమ్మ

P.GANGABHAVANI
1st BA THP

• పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం
అమ్మ ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ

• అమ్మ ఒడి చల్లనైనది
• అమ్మ ప్రేమ కమ్మ నైనది
• అమ్మ రూపం
అపురూపమైనది
. అమ్మ దీవెన దివ్యమైనది
. అమ్మ మది స్వచ్ఛమైనది
. అమ్మ ఆకాంక్ష ఎనలేనిది
• అమ్మ ఋణం తీరలేనిది

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



# అమ్మ సూక్తులు

తల్లి మేలు కోరని చెడ్డ కుమారుడు ఉండవచ్చు. కాని కుమారుని మేలు కోరని చెడ్డ తల్లి ఉండదు.

శంకరాచార్య

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner




అమ్మ గురించి ఎంత చెప్పినా
తక్కువే, అమ్మ కోసం ఎంత
చేసిన తక్కువే, అమ్మను ఎంత
తలచిన తక్కువే....
ఏమంటారు?



Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# రామయ్య దయ్యం



SWATHI

1 BSC

ఒకనాడు గురువుగారికి శిష్యులపై కోపం వచ్చి "ఎక్కడికయినా పోయి చావండిరా! అని కసిరి గొట్టాడు. శిష్యులు చేసేదిలేక ఊరి చివరకు పోయారు. చెరువులో నీరు త్రాగి దాహం తీర్చుకొని తమ కర్తవ్యం గురించి ఆలోచింపసాగారు.

ఇంతలో ఒక తుంటరి 'ఏంటి పంతుళ్ళూ! యిక్కడున్నారు? రామయ్య దయ్యమై ఊరిపొలిమేరల్లో తిరుగుచున్నాడట. యిక్కడకు రాకండి పారిపొండి' అని భయపెట్టాడు.

ఆ మాటలు విన్న వెంటనే శిష్యుల మొహాల మీద నెత్తురుచుక్కలేదు. నిశ్చేష్టులయ్యారు. భయంతో అటునిటూ పరుగెత్తి మరల అక్కడికే వచ్చి 'ఒరేయ్ మనమెందుకు పరుగెడుతున్నాముర!" అని ఆలోచించుకొని

Scanned with OKEN Scanner



కొంతసేపటికి మరల బెంబేలు పడుతూ "జ్ఞాపకమొచ్చింది రామయ్య దయ్యమై మనల్ని పట్టి బాధించడం తధ్యము" అనుకొని తలోదారి పారిపోయారు.

అలావారు పోయిపోయి పరమానందపురాన్ని చేరుకొన్నారు. అక్కడ మధూకరవృత్తిని చేబట్టి దిక్కులేని పక్షుల్లా జీవించసాగారు. గురువుగారికింతలో మరలా శిష్యులపై ధ్యాసమళ్లింది, 'వెర్రికుంకలు! ఎక్కడున్నారో! ఏం జేస్తున్నారో!' అని బెంగపెట్టుకొని వెదకనారంభించారు. కొంత కాలానికి శిష్యుల జాడ తెలిసింది. "రమ్మన"మని కబురు పెట్టారు. కాని వారు "రామయ్య దయ్యమై తిరుగుతున్నాడు. మమ్మల్ని చంపేస్తాడు, మేము రాము" అని బదులు పంపారు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

గురువుగారు శిష్యులను సమాధానపరచి
వెనక్కి పిలిపించారు. గురువుగారు పంపిన
వ్యక్తితో శిష్యులందరు తిరిగి వచ్చి
"బుద్ధిగానే ఉంటామండీ! మమ్మల్ని
కసురుకోకండి! మేమంతా మీ శిష్యులమేగా"
అంటూ గురువుగారి వద్దనే
ఉండిపోసాగారు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# మనశ్శాంతి



M VEERA KUMAR REDDY

1 BTZC

ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు ప్రక్క ఇంట్లో ఒక రైతు నివసించేవాడు. రోజూ తెల్లవారు ఝామునే అతని కోడి కూసేది. ఒకనాడు ఆఫీసరు రైతును పిలచి, "నీ కోడివల్ల నాకు రాత్రంతా నిద్రపట్టడం లేదు", అన్నాడు. ఆ రైతు ఆశ్చర్యపోయి, "నాకోడి తెల్లవారు ఝామునే కూస్తుంది కదండీ! మరి, రాత్రంతా తమరికి నిద్రాభంగం కల్గడానికి, నా కోడి కూతలకి ఏం సంబంధమో అర్థం కావడం లేదు" అన్నాడు. అప్పుడా ఆఫీసరు, "అదేనయ్యా! నీ కోడి ఎప్పుడు కూస్తుందా అని రాత్రంతా ఎదురు చూడడంతో నా నిద్రంతా చెడిపోతున్నది", అన్నాడు. ఈనాడు లోకంలో 90 శాతం మంది ఈ ఆఫీసరులాగ ఉన్నారు. అనుభవించే కష్టాలకన్న కష్టాలు మీద పడతాయేమో, ఏం చేయాలి? అన్న ఆలోచనలతో, దిగులుతో మనశ్శాంతిని దూరం చేసుకుంటున్నారు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# సందేహం

అనగనగా ఒక రోజు ఒక బడిలో బాలుడికి ఒక సందేహం వచ్చింది. అతని గురువుని వెళ్ళి అడిగాడు - గురువుగారు, యెక్కువ మాట్లాడితే మంచిదా, తక్కువ మాట్లాడితే మంచిదా?

గురువుగారు చిరునవ్వుతో ఈ జవాబు చెప్పారు. కప్పకూత రాత్రి-పగలు వినిపిస్తూనే వుంటుంది, అయినా దాన్ని యెవ్వరూ పట్టించుకోరు. కాని కోడి ఒక్కే ఒక్క సారి కూస్తే ఊరంతా నిద్ర లేస్తుంది. దీని వల్ల అర్ధమయ్యేది యేమిటంటే, యెక్కువ మాట్లాడి ప్రయోజనం లేదు. మాట్లాడేది ఒక మాటే అయినా, అది సరైన సమయంలో మాట్లాడితే అందరూ వింటారు. సందేహం తీరిన కుర్రవాడు సంతోషంగా వెళ్ళాడు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# కనిపించే దేవత

JHANSI
1 BSC

మధురానికి అర్థం
నిజమయిన స్నేహానికి చిహ్నం
నిరంతరం నీ తోడయి వుండే నేస్తం
కనిపించే దేవత అమ్మ
సప్తస్వరాలు చాలవు అమ్మ పాడే జోలపాట ముందు
అమ్మ ఒడిలోని లాలింపు ముందు పట్టుపరుపులు
చాలవు పంచభక్ష్యపరమాన్నాలు కన్నా అమ్మ చేతి
గోరుముద్ద మిన్న సిరి సంపదలు చాలవు అమ్మ ప్రేమ
ముందు అమృతం అయినా చాలదు అమ్మ అనురాగం
ముందు విడదీయలేని బంధం సరిహద్దులు లేని
అనుబంధం అమ్మ కళ్ళ నుండి రానీకు కన్నీళ్లు అప్పుడే
ని జీవితంలో ఉంటాయి ఆనందాలు అమ్మను ఉంచుకో
యదలో అప్పుడే ఒక స్థానం ఉంటుంది ఈ లోకంలో

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# గతం

jhansi
1 BSC

"గతాన్ని తుడిచెయ్యకు
భవిష్యత్తు పునాదికి ఒక
మార్గం కావచ్చునేమో..."
"గాయానికి మందు ఉంది
మరి జ్ఞాపకాలకి....?"
"నిన్న, నేడు, రేపు రోజులేమి
మారవు నువ్వు చూసే
పరిస్థితులు తప్ప"

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# అమృతం పంచే తల్లి పై కవితలు



K.KRISHNA VENI
1 BA (THP)

ఈ సృష్టిలో ప్రాణం ఉన్న ప్రతి ప్రాణి
పిలిచే మొదటి పిలుపు అమ్మ.....
అమ్మ కవిత్వాన్ని సైతం
అమృతంగా మార్చే వాక్యం అమ్మ
నవ మాసాలు నీ గర్భగుడిలో నన్ను
మోయటమే గాక మరణం అంచు
వరకు వెళ్లి నాకు జన్మనిచ్చిన నీకు
ఏమిచ్చి రుణం తీర్చుకోను....
అమ్మ....

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

నువ్వు వదిలి వెళ్ళిపోయాక నా
జీవితంలో నీ జ్ఞాపకాలే నాకు
తోడుగా ఉన్నాయి...
అమ్మ సముద్రం లోతుని
ఆకాశం ఎత్తుని చూడగలిగే
రూపము......
అమ్మఅలలు లేని సముద్రానికి
అందం లేదు సూర్యుడు లేని ఈ
ప్రపంచానికి వెలుగు లేదు
అలాగే అమ్మ లేకుండా ఈ
సృష్టి లేదు

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ఉదయాన్నే ఉదయించి సాయంత్రం అస్తమించే సూర్యునిలా

కాదు

యుగాలు మారిన సంవత్సరాలు గడిచిన చెరగని ఒక

రూపం స్నేహం

ఈ సృష్టిలో ఉలి సుత్తి లేకుండా

రూపాన్ని

చెక్కిన అమృత మాత

ఒక అందమైన

అమ్మ...అమ్మ ప్రేమ కంటే గొప్ప ప్రేమ, అమ్మ కంటే గొప్ప భద్రత ఎక్కడా లేదు. అమ్మ ప్రత్యక్ష దైవం. అమ్మ ఋణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిది. కన్న తల్లి: గర్భం దాల్చి బిడ్డను కన్నతల్లి మన అమ్మ.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

దేవుళ్లు, దేవతలు అమృతం తాగి
అమరజీవులు అయ్యారు. కానీ వారికి అమ్మ
ప్రేమ దక్కలేదు. ఆ అదృష్టం మనకు
దక్కింది. అమ్మ మనకు అమృతం
ఇవ్వకపోవచ్చు. కానీ అందుకు అతీతమైన
ప్రేమను ఇస్తుంది.
కన్న తల్లిప్రేమ యావత్ ప్రపంచాన్నే
మరిపింపజేస్తుంది. మనకు కనిపించే
దేవుళ్లలో అమ్మ మొదటి స్థానంలో
నిలుస్తుంది బ్రహ్మదేవుడు తన సృష్టిలో
ఎన్నింటినో సృష్టించాడు. కానీ ఆయన
సృష్టించిన అన్నింటిల్లో అమ్మను మించింది
ఏదీ లేదు. అమ్మప్రేమ అపురూపం..

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ఆది శంకరుని దృష్టిలో తల్లి: "కు
పుత్రోజాయేత క్వచిదపికు
మాతా న భవతి" పుత్రుడు
చెడ్డవాడైనా, తల్లి చెడ్డది
కాబోదు

ఆది శంకరుని దృష్టిలో తల్లి "కు
పుత్రోజాయేత క్వచిదపి కు
మాతా న భవతి" పుత్రుడు
చెడ్డవాడైనా, తల్లి చెడ్డది
కాబోదు'

అని దీని అర్థం (తపర్యం)

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# జీవితం అంటే




K.M.S.AMRUTHA

1BSC

కష్ట సుఖల సంగమం జీవితం
కష్టాలలో కుంగిపోకు సుఖాలలో
పొంగి పోకు.....
చీకటి వెలుగుల కలయిక జీవితం
చీకటి ఎపుడు ఉండదు వెలుగు
కూడా వెంటే ఉంటుంది.
ఆటు పోటుల అలజడి జీవితం
సమస్యాయ పరిస్తే ఉండదు ఏ
లోటు..
ఎత్తు పల్లాల ఎదరే జీవితం కష్టాలు
ఎదురుది లక్ష్యాని చేరితేనే అర్ధం
పరమార్ధం...

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner




ఒక విజయం ఒక అపజయం కలిస్తేనే జీవితం
అపజయమే విజయానికి ప్రేరణ అని తెలుసుకొని
మసులుకో
కలిమి లేమి కలగలపే జీవితం కలిమిలో లేమిలో
ఒక్క లా ఉంటేనే కలదు సుఖం...
సమస్యల పద్మావ్యూహం జీవితం చేదించి గమ్యం
చేరితేనే అర్ధం పరమార్థం....
సుధీర్ఘ ప్రయాణం జీవితం పూర్తి చేయి ఆఖరి మజిలీ
వరకు ఎన్ని అడ్డంకులు వచ్చిన...
బ్రతుకు భారం అయినా ఘోరం అయినా సాగనీ
జీవితం చేయబోకు ఏ పొరపాటు ఉండబోకు
ఏమరపాటు.....
గమ్యం ఉండగా జీవితానికి తొలిగిపోవును ఏ
గృహపాటు అయినా..........

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# ఇద్దరు స్నేహితులు

**G.SATISH**
**1 BA ( THP )**

సీతపురం అనే ఒక గ్రామం ఉండేది. ఇది ఎంతో, ఇక్కడ పచ్చని పొల్లాలు కోయిల రాగాలు ఆదయామే సీతరాముల దేవాలయం నుంచి వచ్చే పాటలు ప్రశాంతమైన వాతవరణం ఈ గ్రామంలో ఉండేవి. ఈ ఊరిలో రంగయ్య, కృష్ణవేణి దంపతుల ఏకైక పుత్రుడు రవి. రవి చాలా మంచివాడు పెద్దలాంటే రవికి చాలా గౌరవం రవి ఉదమామే నిద్రలేచి వాళ్ళ నాన్నతో కలిసి అడవికి వెళ్ళి కట్టెలు తీసుకువచ్చేవాడు. అడవికి వెళ్ళి వచ్చినా తరువ  రవి స్నానం చేసి బడికి వెళ్ళడానికి తయారైయ్యేవాడు. అదే సమయంలో రవి, అమ్మ, నాన్న పొల్లాం పనులకు వెళ్ళారు. రవి గవర్నమెంట్ స్కూల్లో ఐదవ తరగతి. చదువుతున్నాడు. రవి రోజు స్కూల్కి వెళ్ళే ముందు దారిలో ఉన్నా సీతరాముల గుడిలో దర్శనం చేసుకొని వెళ్ళేవాడు. రవి తన క్లాస్లో ఎంతో చురుకుగా ఉండేవాడు. రవి అంటే ఉపాధ్యాయులందరికి ఇష్టం. రవి స్కూల్ మండి ఇంటికి వచ్చి శ్రద్ధగా చదువుకొని బయటికి వెళ్ళి తన స్నేహితులతో కలిసి ఆమెని ఆదుకొని ఇంటికి  వచ్చేవాడు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

ప్రతిరోజు రాత్రి రవి కుటుంబమంతా కలిసి కూర్చొన్ని టివి చూస్తూ భోజనం చేసేవారు. " అది రోజు పడుకొనేముందు వాళ్ళ అమ్మ రవికి ఏదో ఒక నీతి కథ చెప్పేది. ఆ తరువాత అందరూ కలిసి పడుకొనేవారు. అలా ఒకరోజు రవి వాళ్ళ ఇంటికి ఎదురుగా ఒక ఇల్లు ఖాళీగ ఉండేది. ఒకరోజు అవి ఇంటికి ఎదురుగా ఉన్నా ఖాళీ ఇంట్లోకి రహీమ్ అనే ముస్లిం అబ్బాయి వాళ్ళు ఆ ఇంట్లోకి కొత్తగా వచ్చారు. రహీమ్ నాన్నగారు రవీయే చిన్నప్పుడే చనిపోయారు. అప్పటి నుంచి రవీమెని వాళ్ళ అమ్మగారు చూసుకొనేవారు. రహమ్ని వాళ్ళ అమ్మగారు చాలా బాగా పెంచారు. రహీమ్. చాలా తెలివైన అబ్బాయి. అమ్మ అంటే రహీమ్కు చాలా ఇష్టం. వాళ్ళ అమ్మగారు ఒకరోజు రహీమ్ ఇంటికి చ్చారు. వచ్చి వెళ్ళి రహీమ్ వాళ్ళ అమ్మగారితో మాట్లాడతారు. -
అలా కొద్దిరోజులకు అవి అమ్మగారు కృష్ణవేణి, రహీమ్ అమ్మగారు రేష్మతి మంచి స్నేహం ఏర్పడతాది. రహీమ్ ని వాళ్ళ అమ్మగారు ఆఊరిలో ఉన్నా గవర్నమెంట్ స్కూల్ విదువ తరగతిలో రహయ్ అమ్మగారు రవి వాళ్ళ అమ్మగారితో చెప్పినాడు..

అప్పుడు రవి వాళ్ళ అమ్మగారు అవునా! రవి కూడా అనే స్కూల్ం విదవ తరగతి చదువడును అని చెప్పుతారు. ఒక్కడే స్కూల్ నుండి ఇంటికి వస్తాడు.. వాళ్ళ అమ్మగారు రవి వాళ్ళమ్మ అప్పుడు రహీమ్ గారికి వాళ్ళ అబ్బాయిని చూపించి ఇతడే మా అబ్బాయి రహీమ్ అని చెప్పుతారు. అప్పుడే రవి తన స్నేహితులతో కలిసి స్కూల్ నుండి ఇంటికి వస్తాడు. అప్పుడు రవి వాళ్ళ అమ్మగారు రవిని చూపించి ఇదిగో మా అబ్బాయిలు. రవి అని చెప్పుతారు. కొమడు రవి టీమ్ వాళ్ళ అమ్మ -గారితో నమస్కారం ఎండీ అని చెప్పుప్పలేదు. రవి రహిమేని చూసి మీ అబ్బాయి చాలా మంచివాడు ఎండీ మేము ఇట్టరం ఒకే క్లాస్ అని చెప్పేతాడు. ఉడురసీమ్ అవును అని చెప్పుతాడు. అలా రవి, రహమ్ ఇద్దరూ ఒక్కరికి ఒక్కరు పరిచయం అవుతారు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

కొద్దిరోజులకు వాళ్ళ ఇద్దరి పరిచయం పెరిగి స్నేహంగా మారుతుంది. ఈ విధంగా ఇద్దరూ మంచి స్నేహితులు అవుతారు. అలా వీళ్ళు ఇద్దరూ కలిసి రోజు స్కూల్కి వెళ్ళుతారు. ఒకరోజు రవి స్కూల్కి వెళ్ళే. దారి మధ్యలో ఉన్నా బడికి రహీమని కూడా తీసుకొని వెళ్ళి గుడిలోకి రమ్మన్నారమేమ్ తో రవి అంటాడు.. అప్పుడు రహీమ్ రవితో మేము ముస్లింస్ రవి మేము మీ గుడిలోకి రాకుండా రవి అని అంటాడు. అప్పుడు రవి సరే రహీమ్ అని చెప్పి రవి ఒక్కడే గుడిలోపలికి వెళ్ళాుతాడు. తరువాత గుడిలో దర్శనం చేసుకొని రవి బయటికి వస్తాడు. తరువాత రవి, రహీమ్ ఇద్దరూ కలిసి స్కూల్కి వెళ్ళాుతారు. రవి, రహెమ్ ఇద్దరూ క్లాస్ రూమ్ లో ప్రక్కప్రక్కనే కూర్చొంటారు. ఇద్దరూ బాగా చదువుతారు. ఇద్దరికి మంచి మార్కులు వస్తాయి. అలా వాళ్ళ ఇద్దరూ మంచి స్నేహితులు అవుతారు. రోజు ఇద్దరూ కలిసి స్కూల్కి వెళ్ళడం, ఇద్దరూ కలిసి కోత టారు పరిస్తారు) ఆడుకొంటారు. 200 ఇద్దరు మంచి మిత్రులు అవుతారు.

Scanned with OKEN Scanner

రహీమి ని రవి అమ్మగారు చాలా బాగా చూసుకొంటారు. ఇలా కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు రవి రహీమ్ ఇద్దరూ కలిసి స్కూల్కి వెళ్ళుతున్నప్పుడు. రవి మార్గం కాదుమధ్యలో గుడికి వెళ్ళుతున్నప్పుడు దీవికి ఒక నిజా వస్తుంది. రహీమ్ ఎందుకు గుడిలోపలికి రాకుండాకు దర ఆలోచిస్తూ తిరిగి రవి రహీమ్ దగ్గరికి వచ్చి ఇలామాఅడుగుతాడు. రహమ్ అసలు నువ్వు గుడిలోకి. రావడం లేదు అని అడుగుతాడు. అప్పుడు రహమ్ రవితో ఇలా ఇలా చెప్పుతాడు రవి మేము ముస్లింస్ మేము మీగుడిలోకి రాకూడాదు అని చెప్పుతాడు. రవికి . ఈ విషయం అర్థం కాదు. అప్పుడు రవి రహీమ్ ని ఈ రోజు ఎలాగైనా గుడిలోకి తీసుకు వెళ్ళాలి అని అనుకొంటిమి. రవి రహీమ్ చెయ్యి పట్టుకొని గుడిలోపలకి తీసుకువెళ్ళాడు. అప్పుడు రహీమ్ నేను రాను ! రానా! అంటూనే లోపలికి వెళ్ళాతాడు. ఇద్దరూ దేవుణ్ణి దగ్గరకు వెళ్ళాఆరు. ఆ గుడిలోని పూజారి రహిమ్నే చూసి. రవితో ఇలా అంటాడు. ఏమిటి? రవి నువ్వు వీడిని గుడిలోపలకి తీసుకు వచ్చివు వీడు ముస్లిం కదా!

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

అని అంటియె పూరి. అప్పుడు అవి పూజారితో ముస్లిం అయితే గుడిలోకి రాకూడా! పూజారిగారు అన్ని అడుగుతాడు రవి. అప్పుడు పూజారి అలా అని  అ కాదు రా! రవి అని పూజారి అంటాడు. అప్పుడు రవి పూజారితో ఇలా చెపుతాడు. మా స్కూల్లోస్టార్ గారు చెప్పారు. భారతదేశంలో అందరూ ఒక్కటే అని మతాలు, కులాలు ఏవి లేవు అని చెప్పారం అని రవి పూజారితో అంటాడు. అప్పుడు పూజారి రవితో ఇలా అంటాడు రవి అవి అని వారల వరుకు మాత్రమే దా! అని చెప్పుతాడు. అప్పుడు రవి వెంటనే మా అమ్మ కూడా నాతో చెప్పింది. దేవుడు ఒక్కడే అని అంటే అందరికి దేవుడు ఒక్కడే అని కదా! పూతరు గారు అని రవి పూజారితో చెప్పుతాడు. ఇంతలో రవి రహీమ్. స్కూల్ టీచర్ గడిలోకి వచ్చి రవి ఫ్రెజ్రితోచెప్పుతున్న మాటలు విని రవి దగ్గరికి వెళ్ళి ఎంత చక్కగా చెప్పావురా రవి అని చెప్పి, పూజారిగారి -తో ఇలా చెప్పుతాది. ఏవండీ పూజారి గారు ఇలాంటి విషయాలు పిల్లలకి మనం చెప్పాలి. అయినా పిల్లలు దేవుడితో సమానం మనం ఇలా వేరు చేసి చెప్పుట కూడాదు అని టీచర్ పూజారి గారితో చెప్పునుతుంది. అప్పుడు పూజారి కొంచెం ఆలోచించి రవితో, చెప్పుతాడు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

రవి మీ అమ్మ! నాన్న ఎంత సమిత్రు నిన్ను ఎంతో చక్కగా పెంచారు. ఈ వ మస్సులో ఎ చక్కగా ఆలోచిస్తున్నావురవి, వెళ్ళి రవి తీసుకొని వెళ్ళ సీత రాముల దర్శనం చేసుకో వెళ్ళ రవి అని పూజారి రవితో చెప్పంతాడు. అప్పుడు రవి పూజారిగారు అని చెప్పి రవేమని కూడా తీసుకొని వెళ్ళి ఆమె. రవి, రహీమ్ ఇద్దరూ కలిసి వెళ్ళి సీతరాముల దర్శనం చేసుకొని స్కూల్కి వెళ్ళాతారు. ఈ విధంగా రవి మళ్ళ అమ్మగారు చెప్పే నీతి కథలు వాళ్ళ రవి కులాలు, మతాలు లేవు అన్ని భారత -లో అందరూ ఒక్కటి అని ఎంతో చక్కనా.. ఆలోచించాడు.

నీతి:- దేవుడికి, స్నేహానికి అందరూ ఒక్కటే.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# బామనడగనా వోస్తీమో




చంద్రిక
1 BSC

పుట్టినింటిలోనా కన్యాబుట్టిందనీ ||
బామనడగనా వొస్తేమో బలరామన్నా
బామనడగనా వొస్తేమో || సెసిరేకా సిన్నాదీ
బలమంతూడపిమన్యా || యిద్దరికీ
యాడులేదాన్న బలరామన్నా యిద్దరకీ
జోడివుందన్నా ||
మాటా మాటాకీ పతిసెప్పితేనమ్మా || మెడబట్టీ
తోసేనమ్మా | సుబద్దరమ్మా మెడబట్టి
తోసేనమ్మా ||
అడవులా అడువూలా ఆకూలా మేసేటీ ||
అడుపు సెంచులూ మీరమ్మా| సుబద్దరమ్మా
అడువు సెంచులూ మీరన్మా ||

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



యేళేకీ రాజ్యాముందీ యెక్కేకి

గుర్రాలుండాయి అడువు సెంచులుకాదన్నా |

బలరామన్నా

అడవు సెంచులు కాదన్నా ||

రూకాలుంటేగానీ కన్యాలుకు కరువేనా ||

బామలకూ కరువేమన్నా బలరామన్నా

కన్యలకు కరువేమన్నా

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# అమ్మకు ప్రేమతో

V.RAMANA
BA ( EEP )

అమ్మా ఈ జన్మ నువ్వాఇచ్చిన బహుమానం........
నీ రక్త మాంసాల ప్రతి రూపం నేను
నీ ప్రాణమే పణంగా మాకు జన్మనిచ్చేవు.........
ప్రేమ అప్యాయతలతో నన్ను అనురాగం పెనవేసి
పెంచేవు      కొలవలేరు ఏవరు నీ ప్రేమ ఈ లోకంలో
ఈ భూమి మీద అందరికీ నువ్వే ఆధారం
ఎంతటి వారైనా నీ ప్రేమకు  దాసోహం
మొదట గురువు  మొదటి దేవుడు మొదటి
మాట నువ్వె అమ్మ...
కథలు ఎన్నోచెప్పావు జోల పాడి నిద్ర పుచ్చావు
ఆ దేవుడు కుడా తక్కువే నే అనురాగం ముందు
అందరి దేవతల మరు రూపం నువ్వ
నాకు తెలిసి ఎవరు లేరు నీ ప్రేమకు సాటి అమ్మ

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

SANGANI LOKESH
1ST B. A HEP-1

నల్ల మబ్బులు క్రమ్ము కొనగా..!
తెల్ల చినుకై కుమ్మరించగా..!
పుడమి తల్లి పులకరించగా..!
నేలతల్లి నెలలు తప్పుగా..!
వచ్చి చేరెను వానచినుకు..!
నిండ తడిపెను నీటి చినుకు..!
వాగు వంకలు పొంగి పొర్లగా..!
చెరువు దొరువులు నిండి మునగగా..!
వెండి పరదా పరిచినట్లు..!
ఎటు సూచినా నిండు తనమే..!
అన్ని చెట్లకు ప్రాణమొచ్చెను..!
అమ్మ తనమును అలుముకొనేను..!
కమ్మనైనా ఫలామూలిచ్చి..!
జేజేలు గొట్టగా జనముకిచ్చి..!!

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# స్నేహం కోసం

K.సత్యనారాయణ
I BA(THP)

మనటలను బట్టి ఇష్టాన్ని కళ్లను బట్టి
కష్టాన్ని తెలుసుకోవడం ఒక్క స్నేహితుడికే
సాధ్యం

ఒక రోజు ప్రేమ..
స్నేహాన్ని అడిగిందట...!! ప్రపంచమంతా
నేను ఉండగా మళ్ళీ నువ్వు ఎందుకు
స్నేహం నవ్వుతూ చెప్పిందట ఇక్కడ అని
ఎక్కడ అయితే నువ్వు కన్నీళ్ళు
మిగులుస్తావో అక్కడ చిరునవ్వులు
పూయించడానికి ♡..!!

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

నేస్తమా మన స్నేహం! పువ్వులా ఒక్క
రోజులో వదిపోకూడదు! ఆకుల కొన్ని
రోజుల్లో రాలిపోకుడదు! మంచుల కొన్ని
గంటల్లో కరిగిపోకూడదు! అలలా కొన్ని
క్షణాలులో తరలిపోకూడదు! గాలిలా
ఒక్కసారి వీచిపోకుడదు! చిరకాలం
నన్ను వీడని నీడలా నా కంటి రెప్పల! నీ
స్నేహం నెలిచిపోవలి!

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ఓ మిత్రమా! మిల మిల మెరిసే
బంగారం కన్నా! నీ పెదవులపై
చిరునవ్వే నాకు మిన్న! నిజమైన
స్నేహం మనది! చిరకాలం
సాగిపోతుంది! నీ స్నేహం నాకొక
వరం! అమరం,అజరామరం!

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner



పి. వనజ
1st Bsc (CZAC)

మాతృభాష ఏదైనా అది తల్లి తో సమానం. మనం తల్లిని ఎంత గౌరవము ఇస్తామో, మన మాతృభాష ని కూడా అంతే గౌరవించాలి. అది తెలుగు కావచ్చు, ఆంగ్లం కావచ్చు, హిందీ కావచ్చు. ఎవరి భాష వారికి అది గొప్పది. మనం తెలుగు భాష తక్కువ అని అనుకో కూడదు. తెలుగు భాష కి చాలా చరిత్ర ఉంది. తెలుగు భాష సంస్కృతం నుండి ఆవిర్భవించింది.
అందులో
ఎందరో కవులు, రచయితలు గ్రంధ కర్తలు చాలా చాలా రచనలు చేశారు. పర భాష లను గౌరవించడమే తెలుగు భాష, తెలుగు వారి గొప్పతనం. ప్రపంచపు తెలుగు మహాసభలు అమెరికాలోనూ, పశ్చిమ ఆసియా లోనూ, ఆంధ్ర తెలంగాణ లోనూ ప్రతి సంవత్సరం జరుగుతాయి. అమెరికా తెలుగు వారింకా తెలుగుని గౌరవిస్తున్నారంటే, దానర్ధం తెలుగు చాలా గొప్పదనేగా.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

తెలుగు భాష గొప్పతనం తెలియాలంటే తెలుగులో సంభాషించాలి. గొప్పవాళ్లు
రాసిన రచనలు పద్యాలు, గద్యాలు, గేయాలు, కథలు, కవితలు, పల్లెగీతాలు,
కూనిరాగాలు, ఇంకా హాస్య రచనలు, విప్లవ రచనలు విప్లవ గీతాలు చదవాలి.
ఎన్నిటిలోనూ వారు చేసే భావ ప్రకటన, కొత్త కొత్త పదాలు, ప్రాసలు,
సంగీతాలంకారాలు, జ్ఞానం, చరిత్ర తెలుస్తాయి.
మన పట్టణాలు, పల్లెలు, అక్కడ ఉండే ప్రజలు,
విహారయోగ్యమైన ప్రదేశాలు, యాత్రికుల అనుభవాలు,
కట్టడాలు, సెలయేర్లు, అడవులు, వన్య ప్రదేశాలు, గుడులు
గోపురాలు, ఇంకా నదులు, పుణ్య క్షేత్రాలు,

2050

ఎన్నెన్నో ఉన్నాయి మన ప్రదేశాలలో. కానీ మనం అన్నీ
చూడలేము. వాటినిగూర్చి మనం తెలుసుకొని ఇంకొకరికి
ఆవిషయాలు చెప్పాలి. మన భాష గొప్పతనం ముందర
మనం అర్థం చేసుకొని తరువాత అది తెలియని వారికి
చెప్పాలి.
మన భాషలో ఎన్నో గొప్ప భక్తి గీతాలు, మహాభారతం, రామాయణం,
భాగవతం, దశావతారాలు ఇలా ఎన్నెన్నో ఉన్నాయి. మనం ఈకాలంలో ఇవేవీ
చదవకుండా పాశ్చాత్య సంస్కృతి పైనే ఎక్కువ మక్కువ చూపడం న్యాయం
కాదు పద్ధతి కాదు. అది మాతృ ద్రోహం చేయడమే.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

త్యాగరాజు కృతులు, అన్నమయ్య కీర్తనలు కోట్లాది మంది నోళ్లలో ఎపుడూ నానుతూనే ఉంటాయి. క్రీస్తు పూర్వం 300 వ సంవత్సరం లోనే భట్టిప్రోలు కవి తన రచనలు చేశాడు. చాళుక్యుల కాలం లో, ఇక్ష్వాకుల కాలం లో తెలుగు ఎంతో అభి వృద్ధి చెందింది. జిక్కన, గోన బుద్ధారెడ్డి (రామాయణం), గౌరన కవులు భక్తి రచనలు చేశారు. శ్రీనాథుని కావ్యాలు అతి సుందరమైనవి మరి అత్యంత ఆహ్లాదమైనవి. చిన్నయ సూరి తెలుగు వ్యాకరణాన్ని రాశాడు.

ఆధునిక కవులలో రచయితలలో, విశ్వనాథ సత్యనారాయణ, గురజాడ అప్పారావు, నండూరి సుబ్బారావు, దేవులపల్లి కృష్ణ శాస్త్రి, మహాకవి శ్రీశ్రీ, సి నారాయణ రెడ్డి ఎంతో గొప్పవాళ్లు. సామాజిక సమస్యల పైన ప్రజలకు అవగాహన కలిపిస్తూ ఎన్నో కవితలు, వ్యాసాలు, గేయాలు రాశారు.

ఇంత గొప్పభాష తెలుగు భాషాదినోత్సవం ఆగస్టు 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుపుతుంది. తెలంగాణ తన రీతి లో తెలుగు వారందరి తోను తెలంగాణ దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకొంటుంది.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# విజయం



MEDISETTI SIRISHA DEVI
1st B.A(HTP)

- మీకంటూ ఒక లక్ష్యం పెట్టుకుని పని చేయండి లేకపోతే.....! వేరే వాళ్ల లక్ష్యం కోసం పని చేయాల్సి వస్తుంది. సూర్యుడు కంటే ముందు ఎవరు నిద్రలేస్తారో.....! వారే విజయం సాధిస్తారు.

- ప్రపంచం గురించి పట్టించుకోకండి. మీరు ఏం చేసినా.. చేయకపోయినా విమర్శించడమే వారి పని.......

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

• మట్టితో పోరాడితేనే ఒక విత్తనం --
మొక్కగా ఎదగ గలదు......
ఎదురుదెబ్బలకు తట్టుకొని నిలబడితేనే
ఏ మనిషి అయినా జీవితంలో
పరిపూర్ణుడుగా ఎదుగుతాడు.

* లక్ష్యం లేని జీవితం..... చుక్కాని లేని నావ లాంటిదే... లక్ష్యాన్ని చేరే క్రమంలో తప్పులు దొర్లుతున్నాయని బాధపడవద్దు...... లక్ష్యం ఉన్నవాడు ఒక తప్పు చేస్తే ఏ లక్ష్యం లేని వాడు వంద తప్పులు చేస్తాడు... అందుకే జీవితంలో కొన్ని లక్ష్యాలను కలిగి ఉండడం ఎప్పుడూ మంచిది...

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

*జీవితం అనేది గమ్యం కాదు... గమనం మాత్రమే... ఎన్నిసార్లు ఓడినా గెలవడానికి అవకాశం ఉంటుంది... గమ్యం అనంతం... గమనం అనేకం.....

* సాధ్యం కాదు అనుకుంటే..! ఏ పని చేతకాదు.. ప్రయత్నించి చూడు!!! పోయేదేముంది... గెలిస్తే సంతోషం వస్తుంది..! ఓడితే అనుభవం వస్తుంది.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# నాన్నకు ప్రేమతో

పావని
1st BA ( THP)

నాన్నా! జీవితం అంటే ఎలా ఉంటాదో నేర్పించావు, నేను
భయపడితే నాకు ధైర్యం చెప్పావు,
నేను పుట్టినప్పుడు నాకు కొడుకు పుట్టాడు అని పండగ
చేశావంట ఆసుపత్రిలో డాక్టరమ్మకు పెద్ద పెద్ద ఇచ్చావంట!
చాపలు కూడా
నాతోటి స్నేహితుల వాళ్ల నాన్నలు వాళ్లను వేటకు తీసుకెళ్తే
నువ్వు మాత్రం నన్ను బడికి పంపేవాడివి, ఎవరన్నా వచ్చి
ఏమయ్యా ఒక్కడవు రాకపోతే నీ కొడుకుని తోడు
తెచ్చుకోవచ్చు కదా అన్న వాళ్ళనీ,
నా కొడుకు నాకలా వేటకి, మట్టికి పరిమితం అవ్వకూడదు,
నా కొడుకు చదువుకోవాలి అని చెప్పేవాడివి,
అమ్మ నాకు అడిగినప్పుడల్లా రోజు డబ్బులు ఇచ్చేది. నాన్న
నాకు అలా ఇవ్వడు అని అనుకునేవాడిని, కానీ అమ్మ దగ్గర
డబ్బులు లేనప్పుడు అమ్మ కన్నా ఎక్కువ డబ్బులు నువ్వే
ఇచ్చేవాడివి,

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

నేను నీతో సెలవుల్లో చెరువు పనికి వచ్చేటప్పుడు కష్టమైన పని
నువ్వు చేసి, కష్టం లేని పనిలో నన్ను పెట్టే వాడివి,
ఇలా ఎన్నో విధాలుగా నన్ను ఆనందంగా ఉంచడం కోసం దాని
వెనక నువ్వు ఎంతో బాధపడే వాడివి,
నాన్న నీ ప్రేమ వెలకట్టలేనిది, చెబుదామన్నా కాలం సరిపోలేనిది,
ఎలా చెప్పమంటావ్ ఏమని చెప్పమంటావ్! అమ్మ కనడం వరకే
తన బాధ్యత కన్నాక తన కొడుకు తన కాళ్లు మీద నిలబడేంత
వరకు అంతా నాన్న బాధ్యతే!
నాన్న నువ్వు అమ్మలా పైకి ప్రేమని చూపలేకపోయినా, నువ్వు
నాకోసం చేసే ప్రతి పనిలోనూ నా మీద నీకు ఎంత ప్రేమ ఉందో
తెలుస్తుంది నాన్న,
నాన్న నేను ఎవరితో ఎలా ఉండాలో చెప్పింది నువ్వే, ఏది మంచి
ఏది చెడు నేర్పింది నువ్వే, భయాన్ని ఎలా ఎదిరించాలో చెప్పింది
నువ్వే, బాధను ఎలా బదించాలో చూపింది నువ్వే, నా జీవితం
అనే పుస్తకంలో ప్రతి అక్షరం నువ్వు రాసిందేనాన్న ! ఏమిచ్చి నీ
ఋణం తీర్చుకోగలను నాన్న ! నీ కొడుకు గా ఈ చిన్న కవిత
నీకోసం నాన్న!

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# అమితమైన అమ్మ ప్రేమ

T. Anusha
1st BA(THP)

- కడుపులో తన్నుతున్నా
- కనిపెంచే బంధమే అమ్మ
- కనిన తరువాత
- కడుపులో పెట్టుకుని చూసుకునే గొప్ప దైవమే...అమ్మ

అమితమైన ప్రేమ అమ్మ అంతులేని అనురాగం అమ్మ అలుపెరుగని ఓర్పు అమ్మ అద్భుతమైన స్నేహం అమ్మ అపురూపమైన కావ్యం అమ్మ అరుదైన రూపం అమ్మ..

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

అమ్మ కన్న మంచిది ఆమె వంటి పెన్నిధీ
ఎంత వెదకి చూచినా లేదు లేదు ఎందునా.
అమ్మ కంటి వెలుగుతో ఆమె చేతి
చలువతో బ్రతుకు పూలు పూయదా?
సతము ఫలములీయదా?
అమ్మ మనసు ప్రేమలో ఆమె మాట తీపిలో
అమృతమ్ము తొణకదా?

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# ఏది కులం
# ఏది మతం

P. మౌని సాత్విక
1stBA( EEP)

తరాలు మారినా... యుగాలు గడిచినా... జలు
జరుగు తున్నా. మారని నీ బుద్ధికి ఒక విషయం
చెప్పాలనుంది
కులం - నీ రక్తం ఏంటో చెప్తుంది.
మతం - నువ్వు కొలిచే దేవుడిని సూచిస్తుంది"
కానీ.. ఒక్క మంచి మనస్సు మాత్రమే నిన్ను
మనిషిని చేస్తుంది. __ మనిషి స్థాయిని
కించపరిచే
కులాన్ని కాలితో తన్నరా ... మానవాళిని
వేరుచేసే మతాన్ని మంటలో వెయ్యరా...
ప్రేమను మాత్రమే పంచి.. మనిషిగా బ్రతకరా !
మనుష్యులను కలిపేది కులం మతం కాదు..
మానవత్వం.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

T. సురేఖ
1st BA (EEP)

# స్త్రీ

కామంతో మమ్మల్ని చూసే బదులు మాకు అండగా
కావలిలా వుండండి
చేతులు వేసే బదులు, మాకు చేయూతనివ్వం &..
అమంగళమైన ధూషణలు చేసే బదులు,
మాకు 'మేమున్నాం' అన్న ఆదరణ ఇవ్వండి..
దేహాన్ని చూసి మాతో మోహింపక..
మాధుర్యంగా మెలగండి...
ఎందుకంటే..
మీకు కనిపించే ప్రతీ స్త్రీ.. దైవం తో సమానం..
స్త్రీని ప్రేమించడం
గొప్పకాదు..గౌరవించడం
గొప్ప !

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# గురువు గొప్పతనం

Ch. కిషోర్ కుమార్
1st BA (EEP)

అక్షరాలు దిద్దిస్తున్నపుడు తెలియలేదు..
నా జీవితాన్ని మలుపు తిప్పుతున్నారని...
కోపగించుకున్నప్పుడు తెలియలేదు.
నాపై బాధ్యతను పెంచుతున్నారని.., చేతి మీద కొట్టినపుడు
తెలియలేదు.. నా చేతికి పదును పెడుతున్నారని...
ప్రశ్నలడిగినపుడు తెలియలేదు. ప్రపంచాన్ని పరిచయం
చేస్తున్నారని.
పరీక్ష పెడుతున్నప్పుడు తెలియలేదు..
నా ఆత్మ విశ్వాసాన్ని,
పరీక్షిస్తున్నారని..,
మార్కులిస్తున్నపుడు తెలియలేదు.. నాలో సామర్థ్యాన్ని
నింపుతున్నారని..,
ఈ క్షణం తెలుస్తుంది.. నాలో.... విశాల ప్రపంచాన్ని
సృష్టిస్తున్నారని... ఒక ఒక
మహాశక్తిగా మలిచారని.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



# అత్యాశ ఫలం

వై. హిమశ్రీ
1బి.ఎస్ సి
(ఆక్వా టెక్నాలజీ

ఒక ఊళ్ళో గోవిందునే యువకుడు ఉండేవాడు. అతను ఆవులు, గేదెల మందను కొండ ప్రాంతానికి తీసుకెలుతుండేవాడు.

అయితే అవి గడ్డి మేస్తూ చుట్టుపక్కల అటుపడితే అటు వెళుతుండేవి. తప్పిపోతే దొరకవని గోవిందుడు వాటికి చిన్న చిన్న గంటలు మెడకు కట్టాడు. వాటిని మెత్తకు వదిలేసి తాను కట్టెలు కొడుతుందేవాడు. సాయంత్రం అన్నింటికీ ఇంటికి మల్లించేవాడు. గంటలు కట్టడంతో ఎంత దూరంలో ఉన్న వాటిని గుర్తించేవాడు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన ఆవుకి మంచి ఖరీదైనా గంటలు కట్టాడు. అందువల్ల అది తప్పిపోకుండా ఉండేది.

ఒకరోజు ఆ గేదెలు మేస్తున్న వైపు ఒక వ్యక్తి వెళుతు ఆ ఖరీదైనా గంట ఉన్న ఆవును చూశాడు. ఆ ఆవును ఎలాగైనా తస్కరించాలనుకున్నాడు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

వెంటనే గోవిందుడి దగ్గరకి వెళ్లి,

వెంటనే గోవిందుడి దగ్గరకి వెళ్లి, "ఆవు మెడలో గంట ఎంతో బావుంది. నాకు అమ్ముతావా, నీకు కావాల్సినంత సొమ్ము ఇస్తాను" అని అడిగాడు. "వీడెవడో వెర్రివాడిలా ఉన్నాడు. ఉత్తి గంటకి ఎంతో డబ్బులి స్తున్నాడు" అని మనసులో నవ్వుకుని సరేనన్నాడు గోవిందుడు. ఆ వ్యక్తి ఆ గంటను తీసుకుని డబ్బులిచ్చి వెళ్ళాడు. ఆ మరునాడు ఆ గంట కొన్న వ్యక్తి గోవిందుడు ఉన్న చోటికి వచ్చాడు. నెమ్మదిగా మెడలో గంటలేని ఆవును ఇంటికి తీసికెళ్ళిపోయాడు. సాయంత్రం కాగానే ఆ ఆవు తప్ప అన్ని కనిపించాయి. గంట లేకపోవడంతో ఆ ఆవు ఎక్కడున్నదో తెలియలేదు. ఆవు పోయిందని భాధ పడ్డాడు. ఆ గంట కొన్న వాడే ఆవును దొగాలించి ఉంటాడని గ్రహించలేకపోయాడు. అయ్యో, గంట ఉంటే బాగుండేదే అని చింతించాడు.

**నీతి : అత్యాశకు పోతే మన దగ్గర ఉన్నది కూడా పోతుంది.**

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

## జయప్రద చూపులు



B.ADHILAKSHMI
BSC

రెండు కళ్ళ నుంచి చూపులు
సూదులా వచ్చి మాంసపు
ముద్దలపై విచ్చలవిడిగా
తిరుగుతూ ఉంటాయి.
ఆ చూపులు ఎప్పుడూ
ఒక్కటే సంకేతం ఉంటుంది
చిక్కని ఈ అడవిలో
వెలుగుకీ చీకటికీ

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# రత్న మాల ఆది మాధవిని



B.ADHILAKSHMI
BSC

నేను సమాజం చెక్కిన
అబలనీ సాంప్రదాయపు
వంటింటి పిల్లినీకాదు
తాళికి తలవంచిన
రెమ్మనీ దొరగడిలో
నిస్సహాయంగా విరిగిన
కొమ్మనీ కాదు ఇప్పుడు
నేను

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

భూమి కోసం కదిలిన

బాలమ్మను భూస్వామి

ఆంబోతు అధికారాన్ని

ప్రశ్నించిన రాజవను పీడిత

ప్రజాపోరులో కామ్రేడ్ నీ

అదిమ గుణాలకు

నాయకత్వం వహించిన

ఆది మానవిని

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner



A.గోవింద రాజు
2 THP

ఆటపాటలతో సాగవలసిన
బాల్యాన్ని
ఆవహించింది దరిద్రం...
అమాయకపు బాలల
బ్రతుకులను చేసింది అది
ఛిద్రం.. మబ్బు మెరిస్తే
ప్రేలిపోతారో తెలియదు జబ్బు
కరిస్తే రాలిపోతారో తెలియదు
బడికి వెళ్ళడమే నేరంగా
గుడిమెట్లే ఆశల తీరంగా

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

ఆవహించిన దరిద్రాన్ని
అమ్మలతో చీల్చేసి,
రొమ్ములను కూల్చేసి తనువెల్లా
పేల్చేసి, నిప్పులై కాల్చి వేద్దాం..
వారి ఆకలి చరుపులకు
ఆవేదనల కరుపులకు ధీటుగా,
రక్తాలు మరిగించి రాతిగుండెల్ని
కరిగించి దయను గుమ్మరించి
గుణమెల్ల వడకట్టి, జాలి
జల్లెడపట్టి కరుణయేరిపెట్టి కొత్త
ఔషదాన్ని సృష్టిద్దాం..!!

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# నేస్తమా



B.దుర్గ శ్రీ
1 BA ( EEP )

తేనెలోని తీయదనం నీ స్నేహం......
మల్లెలోని తెల్లదనం నీ స్నేహం......
చీకటిలో చిరు దీపం నీ స్నేహం.....
రాగంలోని అనురాగం నీ స్నేహం......
మరువలేనిది నీ స్నేహం.....
మారుపురానిధి నీ స్నేహం .....
కలకాలం కొనసాగాలనీ మన
స్నేహం.......

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# అమ్మప్రేమ



B.SAILAJA
1 BSC ( HBC)

"ప్రపంచంలో అతి పేదవాడు ధనం లేని వాడు కాదు అమ్మ లేనివాడు. అమ్మ ప్రేమ దక్కినవాడు అత్యంత కోటీశ్వరుడు. బిడ్డను ప్రేమగా చూసే ప్రతి తల్లి 'మదర్ థెరీసా'యే. నడకే కాదు నాగరికతను నేర్పిస్తుంది అమ్మ.. అంతులేని ప్రేమానుగారాలకు, ఆప్యాయతకు మారుపేరైన తల్లి ఎవరికైనా ప్రత్యక్ష దైవమే

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner




అమ్మ ఒడి ప్రేమ స్వర్గం " అమ్మ
అనే పలుకు అమృతం అమ్మ
ఇస్తుంది జీవితం అమ్మకు తన
బిడ్డ సర్వస్వం అమ్మ రక్తాన్ని
మాంసాపు ముద్దగా చేసి అమ్మ
ఉపిరిని ప్రాణంగా పోసి అమ్మ
కడుపులో నవమాసాలు మోసి
బిడ్డకూ చూస్తుంది కొత్త ప్రపంచం

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner




మాటలకు అందని అమ్మ గురించి
ఎంత చెప్పినా తక్కువే.
పొత్తిళ్లలో పసికందును చూసి
ప్రసవవేదన మరచిపోయేది అమ్మ.
బ్రహ్మ సృష్టించిన వాటిలో అమ్మను
మించిన అపురూపం లేదు."




Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner


# శిబి చక్రవర్తి



CH .అనిత
1 FBC

శిబి చక్రవర్తి గొప్ప దాత, దయా గుణం కల చక్రవర్తి. ఇతడు ఉశీనరుడు అనే మహారాజు కుమారుడు. భృగుతుంగ పర్వతం మీద ఓ సారి పెద్ద ఎత్తున యజ్ఞం చేసాడు శిబి చక్రవర్తి. ఎందరో మహర్షులు ఆ యజ్ఞానికి హాజరయ్యారు. అందరికీ ఘనంగా మర్యాదలు జరిగాయి. అందర్నీ గొప్పగా సత్కరించాడు చక్రవర్తి. ఆయన ఔదార్యానికి, దాననీరతికి తాపసులందరు ఆశ్చర్యపోయారు. శిబి చక్రవర్తి దానశీలతను పదే పదే ప్రజలందరూ ప్రశంసించారు. ఈ వార్త ఇంద్రుడి వరకూ వెళ్ళింది. ఆయన చక్రవర్తి ఔదార్యాన్ని పరీక్షిద్దామనుకున్నాడు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner



యజ్ఞ వేదిక మీద కూర్చుని ఉన్న శిబి చక్రవర్తి ఒడిలో ఒక పావురం వాలింది. అది మనుష్యభాషలో, "మహారాజా! రక్షించు! నన్ను ఒక డేగ తరుముకొస్తుంది. నన్ను చంపి తినాలని చూస్తుంది. దాని బారి నుంచి నన్ను కాపాడు. నాకు ప్రాణభిక్ష పెట్టు" అని దీనంగా వేడుకుంది. శిబి చక్రవర్తి పావురాన్ని ప్రేమగా నిమురుతూ, "నిన్ను కాపాడే బాధ్యత నాది. నీకు ఎవరి నుంచీ ప్రమాదం రాదు" అని హామీ ఇచ్చాడు. పావురం మనసు కుదుటపడింది. అంతలో అక్కడికి డేగ వచ్చింది. రాజుగారికి ఎదురుగా ఎత్తయిన చోట వాలి పావురం వైపు కొరకొర చూసింది. పావురం భయంతో వణికింది.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

డేగ కూడా మానవభాషలో," మహారాజా! ఈ పావురం నా ఆహారం. తప్పించుకుని వచ్చి మీ శరణుజొచ్చింది. దయతో దానిని నాకు వదలిపెట్టండి" అంది. రాజుగారికీ, సభలో వున్నవారికీ అందరికీ ఆశ్చర్యంగా ఉంది. ఏమిటి పావురమూ, డేగా రెండూ మనుష్యభాషలో మాట్లాడుతున్నాయని.

"ఈ పావురానికి నేను అభయమిచ్చాను. ఆడినమాట తప్పను. అయినా నీకు మాత్రం అంత పట్టుదల ఎందుకు? దీన్ని వదలి మరో ఆహారం వెతుక్కో" అన్నాడు శిబి చక్రవర్తి. "రాజా! నీవు ధర్మప్రభువువి, న్యాయంగా ఆలోచించు. నేను ఆకలితో ఉన్నాను. ఈ పావురం దొరికినట్లే దొరికి తప్పించుకుని పారిపోయి నీ దగ్గరకు వచ్చింది. నోటి ముందరి ఆహారాన్ని తీసివేయడం ధర్మం కాదు. మహాపాపం కూడా! నా కోరికేమీ అన్యాయమైనది కాదు. పావురాలను డేగలు తినటం సహజమే. ఇప్పుడు ఈ ఆహారం లేకపోతే నేను ఆకలి బాధతో మరణిస్తాను. కనుక నా ఆహారాన్ని నాకు విడిచిపెట్టండి" అంది డేగ.

డేగ మాటలకు సభలోని వారంతా ఆశ్చర్యపోయారు. శిబి చక్రవర్తి కూడా ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ "ఓ శ్యేన రాజమా! చూడబోతే నీవు ధర్మాధర్మ విచక్షణ తెలిసిన దానిలా ఉన్నావు. శరణన్న వారిని రక్షించటం రాజ ధర్మం. నీ ఆకలిబాధ తీరడానికి ఏ ఆహారం కావాలో చెప్పు. నువ్వు కోరిన ఆహారాన్ని నీకు ఇస్

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

నేను కోరిన ఏ ఆహారమైనా ఇస్తారా" అని గట్టిగా అడిగింది డేగ. "నిరభ్యంతరంగా!" "అలాగైతే రాజా! నీ శరీరంలో ఈ పావురమంత మాంసాన్ని కోసి నాకివ్వు" 'అంది డేగ. శిబి శిబి చ చక్రవర్తి నవ్వుతూ,"అలాగే! నీకు సంతోషం కలిగించటం కంటే నాకేం కావాలి?" అని అప్పటికప్పుడు ఒక కత్తి, త్రాసు తెప్పించాడు. సదస్యులందరూ నిశ్చేష్టులయ్యారు. శిబి చక్రవర్తి ఆ పదునైన కత్తిని తీసుకన్నాడు. తన శరీరం నుంచి మాంసాన్ని కోసి త్రాసులో వేశాడు. పావురం బరువుకు సరికాలేదు. మరికొంత మాంసం కోసి వేశాడు.అప్పుడూ సరిపోలేదు. మరికొంత జోడించాడు. ప్రయోజనం లేకపోయింది. అది చూడలేక సభలోని వారంతా కళ్ళు మూసుకున్నారు. ముఖంలో బాధను కనబడనీయకుండా చిరునవ్వు నవ్వుతూ చక్రవర్తి మరికొంత మాంసాన్ని కోసి త్రాసులో వేశాడు. ఫలితం లేకపోయింది. రాజుగారి శరీరం రక్తం ఓడుతుంది. చివరకు తానే వెళ్ళి పళ్ళెంలో కూర్చున్నాడు. తనను తానే దానంగా సమర్పించుకున్నాడు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner